క్లుప్తంగా

బీటీ రోడ్ల నిర్మాణానికి రూ.7.20 కోట్లు మంజూరు

హుజూర్‌నగర్ : నియోజకవర్గంలోని మూడు మండలాల్లో దాదాపు 9.02 కిలోమీటర్ల బీటీ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ 7.20 కోట్లు మంజూరు చేస్తూ జీఓ జారీ చేసినట్లు బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే సైదిరెడ్డి విజ్ఞప్తి మేరకు గరిడేపల్లి మండలం కల్మలచెరువు వయా చెవ్వూరిగూడెం నుంచి కందులవారిగూడెం వరకు 4.72 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణానికి రూ 3.50 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. హుజూర్‌నగర్ మండలంలోని లక్కవరం నుంచి మగ్దూంనగర్ వరకు 2.5 కిలోమీటర్ల బీటీ రోడ్డుకు 2.2 కోట్లు, నేరేడుచర్ల మండలంలోని రోళ్లవారిగూడెం నుంచి మూసీఒడ్డుసింగారం వరకు 1.8 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.1.5 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థులకు నోట్ బుక్స్, ప్యాడ్లు అందజేత


ప్యాడ్లు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ జయబాబు

నేరేడుచర్ల : మున్సిపాలిటీలోని నాల్గోవ వార్డు రాజీవ్‌నగర్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు బుధవారం స్థానిక కౌన్సిలర్ షేక్ బాషా నోట్ బుక్స్, పెన్నులు, పరీక్షా ప్యాడ్లను మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వల్లంశట్ల రమేష్‌బాబు, కౌన్సిలర్ తాళ్లూరి సాయి, హెచ్‌ఎం సరిత, ఉపాధ్యాయులు అన్నపూర్ణ, అంగన్‌వాడీ టీచర్ పాపమ్మ, నాయకులు నవీన్, వెంకటేశ్వర్లు, రాజేష్, గోవింద్ గౌడ్, సతీష్, కోటి, మున్సిపల్ మేనేజర్ అశోక్ రెడ్డి, వార్డు ఆఫీసర్ ఇమాం ఉన్నారు.

చీరల పంపిణీ


మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ షేక్ సలీమా

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో శ్రీమణికంఠ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడి వద్ద బుధవారం ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం సర్పంచ్ షేక్ సలీమారంజాన్ రూ.5 వేల విలువ గల చీరలను మహిళలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో షేక్ అలీపాషా, నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

దొడ్డా నారాయణరావుకు ఘన సన్మానం


దొడ్డా నారాయణరావును సన్మానిస్తున్న సర్పంచ్, పాలకవర్గ సభ్యులు

చిలుకూరు : తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా బుధవారం చిలుకూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్ దొడ్డా నారాయణరావును పాలకవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నారాయణరావు గ్రామానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ కొడారు బాబు, ఎంపీటీసీ బెల్లంకొండ రమణ నాగయ్య, ఉప సర్పంచ్ ముక్కా లక్ష్మీనారాయణ, డీఎల్‌డీఏ డైరెక్టర్ కస్తూరి నర్సయ్య, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గుర్రం జాషువా జయంతిని జయప్రదం చేయాలి

హుజూర్‌నగర్ : పట్టణంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో నవయుగ కవి చక్రవర్తి పద్మభూషణ్ గుర్రం జాషువా జయంతిని గురువారం జాషువా సాహిత్య కమిటీ, ఎంజేఎఫ్ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బుధవారం పట్టణంలో విలేకరులతో వారు మాట్లాడారు. కవులు కేవీ సత్యనారాయణ, వింజమూరి అంబేద్కర్ హాజరవుతున్నారని, కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో నిర్వాహకులు బి.రామారావు, ఎం.ప్రభాకర్ రావు, కౌన్సిలర్ కె.శ్రావణ్ కుమార్, ఎం.శరత్ కుమార్, బి.రవీంద్ర, బి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పులి సంచరిస్తుందన్న భయంలో మండల ప్రజలు

మోతె : మండలంలోని సిరికొండ, సర్వారం గ్రామాల సరిహద్దుల్లో పులి సంచరిస్తుందనే సమాచారంతో ప్రజలు, రైతులు భయాందోళన చెందుతున్నారు. రాత్రివేళ బయటకు వెళ్లాలంటేనే ప్రజలు వణికిపోతున్నారు. మరీ ముఖ్యంగా రైతులు వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లలేకపోతున్నారు. అటవీశాఖ అధికారులు రక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. వారం రోజుల నుంచి చివ్వెంల మండలం బండమీది చందుపట్ల గ్రామ పరిధిలో పులి ఉన్నట్లు సోషల్ మీడియాలో ఫొటోలు వైరల్ అవుతున్నాయి.

వైభవంగా గణేశ్ శోభాయాత్ర


కోదాడ: పెద్దచెరువు వద్ద గణనాథుల నిమజ్జనం పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మల్లయ్య


మునగాల : గణేష్ శోభాయాత్రలో కోలాటం వేస్తున్న మహిళలు


కోదాడ : రంగా థియేటర్ వద్ద శోభాయాత్రను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్


కోదాడ : నయానగర్‌లో వినాయక ఊరేగింపులో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు


నేరేడుచర్ల : శోభాయాత్రలో గణనాథుడికి హారతి ఇస్తున్న మహిళలు

కోదాడ : పట్టణంలో గణేష్ శోభాయాత్రను బుధవారం భక్తులు ఆనందోత్సాహాలతో నిర్వహించారు. రంగా థియేటర్ వద్ద గణనాథుడి శోభాయాత్రను ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ జెండా ఊపి ప్రారంభించారు. నయానగర్‌లో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు వంగవేటి రామారావు, లక్ష్మీనారాయణరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం శోభాయాత్రను ప్రారంభించారు. రంగా థియేటర్ వేదిక వద్ద వివిధ పార్టీల నాయకులు, ఉత్సవ సమితి సభ్యులు విగ్రహాలకు వీడ్కోలు పలికారు. పట్టణంలోని విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి అనంతగిరి రోడ్డులోని పెద్దచెరువులో నిమజ్జనం చేశారు.

లక్షల్లో పలికిన లడ్డూ ప్రసాదాలు

పట్టణంలోని క్యాన్వాసింగ్ ఏజెంట్స్ ఏర్పాటు చేసిన మండపం వద్ద ఏర్పాటు చేసిన 222 కేజీల లడ్డూను గణేష్ ఉత్సవ కమిటీ యూత్ సభ్యులు 1,21,500 రూపాయలకు వేలంలో దక్కించుకున్నారు. ఖమ్మం క్రాస్ రోడ్డులోని వెంకటేశ్వర హిల్స్ కాలనీలో లడ్డూను రూ.1,00,116 ఇమ్మడి రమేష్ దక్కించుకున్నాడు.

నిమజ్జనాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

నడిగూడెం : వినాయకుడి నిమజ్జనాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని బీసీ కాలనీలో వినాయకుడి మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సమాజంలో ఐక్యత ఉంటుందన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మోతె : మండలంలో ప్రతిష్ఠించిన గణనాథులకు బుధవారం భక్తులు పూజలు నిర్వహించారు. పలు చోట్ల అన్నదానం చేశారు. వినాయకుడి లడ్డూ వేలం పాట నిర్వహించారు. అనంతరం గణనాథుల శోభాయాత్ర నిర్వహించి నిమజ్జనం చేశారు.

చిలుకూరు : మండల వ్యాప్తంగా బుధవారం గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో వినాయక విగ్రహాల శోభాయాత్ర నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండలంలోని గ్రామాల్లో బుధవారం వినాయక శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ముందుగా వినాయక విగ్రహాల వద్ద పూజలు చేసి లడ్డూ వేలం పాట నిర్వహించారు. సమీప చెరువుల్లో గణనాథుల విగ్రహాలను నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో మహిళలు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

మునగాల : మండల వ్యాప్తంగా గణేష్ శోభాయాత్రను భక్తులు కనుల పండువగా నిర్వహించారు. అనంతరం నిమజ్జనం చేశారు. మండల కేంద్రంలో నిర్వహించిన శోభాయాత్రలో పలువురు పురప్రముఖులు పాల్గొన్నారు.

కృష్ణానది వద్ద వినాయకుల నిమజ్జనం

మఠంపల్లి : మండలంలోని మట్టపల్లి వద్ద గల కృష్ణానదిలో బుధవారం పెద్ద సంఖ్యలో గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వంతెనపై ఎంపీపీ పార్వతీకొండానాయక్, కోదాడ డీఎల్‌పీఓ శ్రీరాములు, ఎంపీడీఓ జానకిరాములు, ఎంపీఓ ఆంజనేయులు, ఎస్ఐ సీహెచ్.బాలకృష్ణ, అధికారులు పర్యవేక్షించారు.

ఎస్ఆర్‌కె అపార్ట్‌మెంట్‌లో లడ్డూ రూ.37,100

నేరేడుచర్ల : మండలంలోని పెంచికల్‌దిన్నలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద లడ్డూ ప్రసాదాన్ని వేలం పాటలో గ్రామానికి చెందిన యరమాద నాగేశ్వర్‌రావు రూ.35.501లకు కైవసం చేసుకున్నారు. అదేవిధంగా నేరేడుచర్లలోని ఎస్ఆర్‌కె అపార్ట్‌మెంట్‌లో వినాయకుడి విగ్రహం వద్ద లడ్డూను రాసంశెట్టి రాంబాబు రూ.37,100లకు దక్కించుకున్నాడు. అనంతరం వినాయకుల శోభాయాత్ర నిర్వహించి, నిమజ్జనం చేశారు.

ప్రశాంతంగా వినాయక నిమజ్జనం

హుజూర్‌నగర్ : చింతలపాలెం మండలంలోని బుగ్గమాదారం వద్ద కృష్ణానదిలో వినాయక నిమజ్జనాలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. వివిధ గ్రామాల నుంచి భక్తులు వాహనాలపై గణనాథుల విగ్రహాలను తీసుకొచ్చి నిమజ్జనం చేస్తున్నారు.

గణేశ్ మండపంలో భజన సంకీర్తన

హుజూర్‌నగర్ : పట్టణంలో గణేశ్ నవరాత్రులు కొనసాగుతున్నాయి. బుధవారం పట్టణంలోని పలు వార్డుల్లో గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపాల్లో భజన, సంకీర్తన చేశారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.


మఠంపల్లి : విగ్రహాల నిమజ్జనాన్ని పర్యవేక్షిస్తున్న డీఎల్‌పీఓ, ఎంపీపీ, ఎంపీడీఓ, పోలీసులు


హుజూర్‌నగర్ : బుగ్గమాదారం వద్ద కృష్ణానదిలో వినాయకులను నిమజ్జనం చేస్తున్న భక్తులు


కోదాడ : వినాయకుడి ఊరేగింపులో నృత్యం చేస్తున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్


గరిడేపల్లిలో..


నేరేడుచర్ల : పెంచికల్‌దిన్నలో గణపతి లడ్డూను వేలంలో దక్కించుకున్న నాగేశ్వర్‌రావు


చిలుకూరులో..

బీఆర్ఎస్‌లో చేరిన వారికి తగిన గుర్తింపు

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్


కోదాడ : పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే

కోదాడ : సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరుతున్న వారికి తగిన గుర్తింపునిస్తామని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మోతె మండలం నామవరం, అన్నారిగూడెం గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో శీలం సైదులు, మధుసూదన్‌రెడ్డి, పాషా, నగేష్, శ్రీనివాస్, రవి, వెంకన్న, చంటి, పుల్లయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేరికలు

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి


గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

హుజూర్‌నగర్ : తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బుధవారం మేళ్లచెరువుకు చెందిన పలువురు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పరిపాలన విధానం, అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రచారం చేయాలని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ శంకర్ రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్, వి.వెంకటరెడ్డి, బాలవెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎండుతున్న వరి పొలాల పరిశీలన


పొలంలో నిలబడి ప్లకార్డులు ప్రదర్శిస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ : ఎడమ కాలువ ఆయకట్టులో వరి పొలాలు ఎండుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని పీఏసీఎస్ డైరెక్టర్ దేవరం మల్లేశ్వరి, రైతు సంఘం నాయకుడు పులిచింతల అంజిరెడ్డి ఆరోపించారు. బుధవారం హుజూర్‌నగర్ పరిసరాల్లో ఎండిపోతున్న పంట పొలాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా సాగునీరు, సరిపడా విద్యుత్ ఇవ్వాలని ప్లకార్డులు ప్రదర్శించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం 24 గంటలు ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు ప్రచారం చేసుకుంటుందని కానీ క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పొట్ట దశకు వచ్చిన వరి పంటలను కాపాడుకోవాలంటే సాగర్ నీటిని వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. రైతు సంఘం నాయకులు పి.వెంకట్‌రెడ్డి, సీహెచ్.సైదులు, కె.అరవింద్ రెడ్డి, డి.సురేష్‌రెడ్డి, ఎన్.సురేష్‌రెడ్డి, ఎం.జానయ్య, పి.సత్యనారాయణరెడ్డి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి


పెదవీడులో గర్భిణులకు సీమంతం చేస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ

మఠంపల్లి : గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల ఆరోగ్యంపై అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీపీ ముడావత్ పార్వతీకొండానాయక్ అన్నారు. బుధవారం మండలంలోని పెదవీడులో గల రైతు వేదికలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాసోత్సవాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతం, చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. అనంతరం ఎంపీపీని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జానకిరాములు, సర్పంచ్ సయ్యద్‌బీబీకుతుబ్, ఎంపీటీసీ వెంకటరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ పశ్య రామనర్సమ్మ, సీడీపీఓ విజయలక్ష్మి, హెచ్‌ఎం కీతా శ్రీనివాసరావు, సూపర్‌వైజర్లు వసంత, లక్ష్మి, నిర్మల, ఎంఎల్‌హెచ్‌పీ ఆదిలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశాలు పాల్గొన్నారు.

అధికార పార్టీ కార్యకర్తలకే సంక్షేమ పథకాలు

గరిడేపల్లి : రాష్ట్ర ప్రభుత్వం అధికార పార్టీ నాయకులు, కార్యకర్తల కోసమే సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని సీపీఐ, సీపీఎం మండల కార్యదర్శులు పోకల వెంకటేశ్వర్లు, షేక్ యాకుబ్ ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్క పథకం పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదన్నారు. కేసీఆర్ ఓట్ల కోసమే జిమ్మిక్కులు చేస్తున్నారని అన్నారు. అర్హులైన పేదలందరికీ గృహలక్ష్మి పథకాన్ని అందించాలని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల్లో కేసీఆర్‌కు తగిన గుణపాఠం తప్పదన్నారు. సమావేశంలో నాయకులు ఉన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి


వైద్యాధికారికి సమ్మె నోటీస్ ఇస్తున్న ఆశా వర్కర్లు

మునగాల : దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఆశా వర్కర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బచ్చలకూర స్వరాజ్యం కోరారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.రవీందర్‌కు ఆశా వర్కర్లతో కలసి ఆయన సమ్మె నోటీస్ అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ఆశా వర్కర్లకు రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ మండల నాయకులు ఎస్.వాణి, వై.లక్ష్మి, కె.మార్తమ్మ, బి.నాగలక్ష్మి, ఎం.లక్ష్మి, గోవిందమ్మ, డి.లక్ష్మి, జి.ప్రమీల, ఏ.సైదమ్మ పాల్గొన్నారు.

అమరవీరులను స్మరించుకోవాలి


మట్టి సేకరిస్తున్న బీజేపీ నాయకులు

హుజూర్‌నగర్ : దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులను స్మరించుకోవాలని బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ వేముల శేఖర్‌రెడ్డి అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు ×నా భూమి – నా దేశం× కార్యక్రమంలో భాగంగా బుధవారం హుజూర్‌నగర్‌లో అమృత కలశంలో మట్టిని సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలో అమర వీరుల స్థూపం నిర్మాణానికి ప్రతి గ్రామం నుంచి మట్టి సేకరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎం.చంద్రారెడ్డి, డి.రామరాజు, జి.సతీష్, జి.గోపి, ఎం.వెంకటేశ్వర్లు, జి.శ్రీను, జె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భగత్‌సింగ్ జయంతి


నడిగూడెం : బృందావనపురంలో భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నడిగూడెం : మండల పరిధిలోని బృందావనపురంలో స్వాతంత్ర్య పోరాట యోధుడు భగత్‌సింగ్ 116వ జయంతి వేడుకలను డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్, మండల అధ్యక్షుడు జమ్మి యల్లయ్య, నాయకులు నోసిన అంజి, గోలి సతీష్, కాసాని రాంబాబు, కామల్ల ప్రవీణ్, చల్లా బాబు, జమ్మి వేణు, గోలి త్రినేష్, నవీన్ పాల్గొన్నారు.

ఊరూరా ‘స్వచ్ఛతా హీ సేవా’


మఠంపల్లి : అల్లీపురంలో మొక్కలు నాటుతున్న సర్పంచ్, కార్యదర్శి

మఠంపల్లి : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మఠంపల్లి మండలంలోని అల్లీపురం, కామంచికుంటతండా, పెదవీడు, బక్కమంతులగూడెం, మట్టపల్లి, రామచంద్రాపురంతండా తదితర గ్రామాల్లో మొక్కలు నాటారు. పారిశుధ్య పనులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కోళ్లపూడి వెంకయ్య, సయ్యద్‌బీబీ కుతుబ్, విజయకుమారి వెంకటరెడ్డి, విజయలక్ష్మీవెంకటరమణ, కృష్ణానాయక్, కార్యదర్శులు నరేందర్‌రెడ్డి, లక్ష్మణ్‌నాయక్, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి


హుజూర్‌నగర్‌రూరల్ : కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ


మునగాల : నివాళులర్పిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


నేరేడుచర్ల : కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పద్మశాలి సంఘం నాయకులు

హుజూర్‌నగర్‌రూరల్ : స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను సాధించాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ కోరారు. బుధవారం పరిషత్ కార్యాలయంలో లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీఓ లావణ్య, సూపరింటెండెంట్ నర్సిరెడ్డి, ఏపీఓ శైలజ, సీనియర్ అసిస్టెంట్ చంద్రకళ, అరుణ, భాస్కర్, సాయిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మునగాల : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎలక బిందు, ఎంపీడీఓ బి.వెంకటేశ్వర్లు, ఎంపీఓ భూపాల్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

నేరేడుచర్ల : నేరేడుచర్లలో స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని బుధవారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు గుర్రం మార్కెండేయ, మండల అధ్యక్షుడు పిల్లలమర్రి పుల్లారావు, యరమాద యాదగిరి, ముషం నర్సింహ, నక్క రమాదేవి, నర్సింహ, శేఖర్, యుగేందర్, ఉపేందర్, సత్యనారాయణ, బాబు సోమశేఖర్ తదితరులు ఉన్నారు.

మంత్రికి చిత్రపటం బహూకరణ


మంత్రికి చిత్రపటాన్ని బహూకరిస్తున్న ప్రసాద్

సూర్యాపేట: గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ కళాకారుడు గీసిన మంత్రి జగదీశ్‌రెడ్డి చిత్రపటాన్ని బుధవారం కలెక్టరేట్‌లో తెలంగాణ మున్సిపల్ కౌన్సిలర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, కౌండిన్య గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది కేఎల్ఎన్ ప్రసాద్‌లు మంత్రికి బహూకరించారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, టీఆర్ఎస్ నాయకులు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, కారింగుల అరవింద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలి


సమ్మె నోటీస్ ఇస్తున్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, కార్మికులు

హుజూర్‌నగర్ : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 28 నుంచి చేయనున్న నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లోని ఎంఈఓ కార్యాలయంలో సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నం భోజన ఏజెన్సీ కార్మికులు చాలీచాలని జీతాలతో, జీతాలు సరిగ్గా రాకున్నా అప్పులు చేసి విద్యార్థుల కడుపు నింపుతున్నారని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల వేతనం వెయ్యి నుంచి రూ.3 వేలు అమలు చేస్తానని చెప్పిన ప్రభుత్వం జీఓను ఇంత వరకు విడుదల చేయలేదని అన్నారు. వారికి కనీస వేతనం రూ.10 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ కార్మికులు సూరమ్మ, లక్ష్మి, నాగమణి, సత్యవతి, విశాలాంధ్ర, వరలక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత సమాజానికి కృషిచేయాలి


విద్యార్థులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయిస్తున్న మున్సిపల్ అధికారులు

హుజూర్‌నగర్ : ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ ఎస్.వెంకటేశ్వర్లు అన్నారు. స్వచ్ఛతా హీ సేవాలో కార్యక్రమంలో భాగంగా బుధవారం హుజూర్‌నగర్‌లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పారిశుధ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడి, పొడి చెత్త వేరుచేయుట, కంపోస్ట్ ఎరువు తయారు చేయుటపై అవగాహన కల్పించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వాడొద్దని చెప్పారు. అనంతరం విద్యార్థులచే స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వాణి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, పర్యావరణ ఇంజనీర్ రాజశేఖర్, వార్డు ఆఫీసర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.